www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 30 మే 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు: మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆల్ ఇండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. సోమవారం నిర్వహించిన ఈ ప్రదర్శనలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కొండమ్మ మాట్లాడారు. రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి జి. సునీత స్త్రీ విముక్తి సంఘటన నగర నాయకులు భువనేశ్వరి ముత్తు రవణమ్మ అనూష పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దృశ్యం

'జక్కా'ఆశయాలు కొనసాగించాలి..!

విగ్రహాలు కాదు..వికాసకేంద్రాలు కావాలి - జె.వి భవన శంకుస్థాపనలో పి.మధు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు పి మధు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

"జక్కా వెంకయ్య పీడిత, తాడిత ప్రజల ప్రతినిధి అని, భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేదవారి వరకు పేదల కోసం జీవించిన గొప్ప వ్యక్తి " అని సిపిఎం సీనియర్ నేత పి.మధు అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక మాలకొండారెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించనున్న జక్కా వెంకయ్య కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన శంకు స్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆయన ఐదో వర్థంతి సభలో జక్కా వెంకయ్య చిత్ర పటానికి ఆయన పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కా వెంకయ్య జిల్లాలో సిపిఎం ఉద్యమాన్ని నిర్మించినటువంటి మహోన్నత వ్యక్తిని కొనియాడారు.పేదల పక్షపాతిగా వారి సమస్యలు తీసుకొని నిరంతరం పనిచేశారన్నారు. రెండుసార్లు అల్లూరు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాప్రతినిధిగా ఎలా ఉండాలో నిరూపించిన వ్యక్తి జక్కా వెంకయ్య అన్నారు. ఇటీవల దగదర్తి మండలంలో ఎవిమిడి గ్రామంలో పర్యటిస్తే అక్కడ ప్రజలు రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా జక్కా వెంకయ్య చేసిన సేవలను తెలిపారన్నారు. నిరాడంబరంగా జీవించడం సుందరయ్య తరువాత జక్కా వెంకయ్య చూసి నేర్చుకోవాలన్నారు. సుందరయ్య తన వీలునామాలో పార్టీ నేతలు చనిపోయిన తరువాత వారి విగ్రహాలు కాకుండా, ప్రజలకు ఉపయోగపడే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, వికాస కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే వెంకన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ఉన్నా, అలా కాకుండా ఈలాంటి వికాస కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఆల్ ఇండియా పార్టీ కమిటీ సభ్యులుగా అంచెలంచెలుగా పార్టీ నాయకులుగా ఎదిగారన్నారు. పేద రాజ్యాన్ని సోషలిజాన్ని భారతదేశంలో తీసుకురావాలని అకుంఠిత దీక్షతో పనిచేసిన వారి ఆశయాన్ని మనందరం ముందు తీసుకువెళ్లడమే నిజమైన నివాళి అన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రస్తుత అధికారపార్టీలు వ్యవహరిస్తున్న తీరు చేస్తుంటే ఆందోళన కలుగుతుందన్నారు. ఆపార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో జక్కా వెంకయ్య భూ పోరాటం, కూలీ రేట్ల పెంపు, సారాయి వ్యతిరేక ఉద్యమం, ఆరోగ్యశ్రీ ఉద్యమం, కృష్ణపట్నం పోర్టు, థర్మల్ ప్రాజెక్టులు, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఈ సభకు సిపిఎం సీనియర్ నేత మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్.కె సిరాజ్, నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, జక్కా శేషమ్మ, అల్లుడు పెన్నా సుధాకర్ రెడ్డి, కుమార్తె శాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య , సీనియర్ లాయర్ బివి రమణారెడ్డి, టి.రమణయ్య, డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు, సీనియర్ లాయర్ మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర కార్యదర్శికత్తి శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్.గోపాల్, బి.దయాకర్ ఎండి అబ్దుల్ అజీజ్, కొండ ప్రసాద్,కిన్నెర కుమార్, డి సంపత్ ,రఫీ అహ్మద్, జె.తిరుపాలు,వీర్ల శ్రీనివాసులు ఎం.సుధాకర్, జి. నాగేశ్వరరావు, ఎస్.కె షేహినా బేగం పాల్గొన్నారు.

జక్కా వెంకయ్య భవనానికి శంకుస్థాపన చేస్తున్న సిపిఎం నేతలు పి. మధు, మూలం రమేష్, చంద్ర రాజగోపాల్ తదితరులు

పోర్టు మొదటి దశ నిర్మాణ పనులు పూర్తి

రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

ప్రజాశక్తి - నెల్లూరు :రామాయపట్నం పోర్టు మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయినట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. సోమవారం గుడ్లూరు మండల పరిధిలోని రామాయపట్నం పోర్టులో జరుగుతున్న అభివద్ధి పనులను వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఎల మానుగుంట మహీధర్ రెడ్డి, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రి పరిశీలించారు. తొలుత రామాయపట్నం పోర్టుకు వచ్చిన మంత్రికి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక స్వాగతం పలికారు. అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ. 16వేల కోట్లతో నాలుగు పోర్టుల నిర్మాణ పనులు చేపట్టినట్లు అమర్‌నాథ్ తెలి పారు. అందులో ఒకటి రామాయపట్నం ఒకటి అన్నారు.

పోర్టు పనుల గురించి వివరాలు తెలుసుకుంటున్న మంత్రి అమర్‌నాథ్

త్వరలో ఫిషింగ్ హార్బర్ ప్రారంభం

బోగోలు మండల పరిధిలోని రూ.300 కోట్లతో చేపట్టిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు 95 శాతం మేర పూర్తయ్యాయని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. సోమవారం బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్న అభివద్ధి పనులను వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కలెక్టర్ ఎం హరినారాయణ, అధికారులతో కలిసి మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశీలించారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రికార్డు సమయంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులను చేపట్టామని, ఇప్పటికే 95 శాతం మేర పనులు పూర్తికాగా, మౌలిక వసతులకు సంబం ధించి మరో 5 శాతం పనులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఈ పనులను కూడా త్వరలో పూర్తిచేసి ముఖ్యమంత్రి చే ప్రారం భోత్సవం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బకింగ్ హామ్ కెనాల్ మరమ్మత్తులు, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి తమ దష్టికి తీసుకొచ్చారని, వీటిని పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించినట్లు మంత్రి చెప్పారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, కావలి ఆర్డిఓ శీనా నాయక్, ఏపీ మారిటైం బోర్డు చీఫ్ ఇంజనీర్ రాజగోపాల్ పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో గిరిధర్‌రెడ్డి

ఘనంగా గిరిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎంఎల్ఎ కార్యాలయానికి భారీగా గిరిధర్‌రెడ్డి అభిమానులు, కార్యకర్తలు తరలి వచ్చారు. పుట్టిన రోజును పురస్కరించుకొని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే తమ బలమని కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని ప్రకటించారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

నెల్లూరు:జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ట్రైనింగ్ కలెక్టర్ సంజన సింహ,డిఆర్ఒ వెంకటనారా యణమ్మ, జడ్. పి.,, సి .ఇ ఓ. చిరంజీవి తో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఏ, ఐసిడిఎస్ పిడిలు కె. సాంబ శివారెడ్డి, , సౌజన్య, డిసి హెచ్ రమేష్ నాథ్ , డిపిఓ సుస్మిత, డీఈవో గంగాభవాని, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ బాలాం జనేయులు, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిబద్ధతతో పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నెల్లూరు : నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో మాజీ సిఎం నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో కోటంరెడ్డి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆ పార్టీ నగర, రూరల్ నియోజకవర్గ టిడిపి మహిళా నాయకులు పాలాభిషేకం చేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇంచార్జీ అబ్దుల్ అజీజ్, నగర నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి సంధ్యా రెడ్డి మాట్లాడారు. జిల్లా మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూలక్ష్మి విజయ నెల్లూరు నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గ మహిళా సెంటర్లు, కమ్మ కళ్యాణి వనజా రెడ్డి మాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పుత్తూరు తైలజ కిరణ్ శ్రీనివాసులు మామిడాల మధు, కువ్వారపు బాలాజీ సాబీర్ ఖాన్ ఆకుల హనుమంతరావు మల్లి పాల్గొన్నారు.

నెల్లూరులో..

కందుకూరులో

కందుకూరు :ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్క రించుకొని రాజ మహేంద్రవరం వేదికగా సోమవారం జరిగిన మహానాడు వేదికలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల చేసి 2024 సార్వత్రిక ఎన్నికల మొదటి ఫేజ్ మేనిఫెస్టోపై తెలుగు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం తెలుగు మహిళ, తెలుగు యువత ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. పలువురు మహిళలు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళకు అన్ని విధాల అండగా ఉండేందుకు మహాశక్తి పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళల కోసం ప్రకటించిన అంశాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గ, పట్టణ మహిళలు, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ అధ్యక్షులు, పట్టణ కమిటీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.

ఎస్ఐ ఇంద్రసేనా రెడ్డి బదిలీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తోటపల్లిగూడూరు ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి బదిలీ అయ్యారు. ఇంద్రసేనా రెడ్డి ఉదయగిరి పోలీసు స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరు ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న జంపాని కుమార్ నియమితులయ్యారు.

విరాళం అందజేత

కందుకూరు :కందుకూరు అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు కలసి గత రెండు సంవత్సరాలు నుంచి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా కందుకూరు వాస్తవ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు భార్య నాగేశ్వరి కుమా రుడు బిందు సాకేత్ కలసి పునర్నిర్మాణం కోసం రూ.50,200 పునర్నిర్మాణ ఆలయ కమిటీ సభ్యులు మాదాల మాల్యాద్రి చేతు మీదగా నగదు అందజేశారు.

మానవత్వం చాటుకున్న రామాంజనేయులు

కందుకూరు : నిరంతరం సేవా కార్యక్రమాల్లో, రక్తదానాల్లో, వికలాంగుల సేవలో ఉండే చెన్నా రామాంజనేయులు సోమవారం కోటమ్మ అనే వద్ధురాలు కందుకూరు శివాలయం వద్ద యాచన చేస్తోంది. గత రెండు రోజులుగా తీవ్రమైన ఎండ వల్ల సొమ్మసిల్లి పడిపోయిన పరిస్థితి గమనించిన చెన్నా రామాంజనేయులు శనివారం 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చేపించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యం అందుతోంది.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

కందుకూరు :జూన్ 17,18 తేదీల్లో కందుకూరు పట్టణంలో జరిగే సిపిఎం కందుకూరు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం వలేటివారిపాలెం, ఉలవపాడు మండలాల ఇన్‌ఛార్జులు జివిబి కుమార్ కుమార్ కోరారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం వలేటివారిపాలెం, ఉలవపాడు మండల బాధ్యుల సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు మాదాల రమణయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడారు. సిపిఎం ఉలవపాడు మండల నాయకులు ఎస్.డి గౌస్ బాషా, వలేటివారిపాలెం మండల నాయకులు డి జాన్, చెన్నకేశవులు ఉన్నారు.

ప్రశంసా పత్రం అందజేత

ప్రజాశక్తి - లింగసముద్రం : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనభరిచిన లింగ సముద్రం ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లుకు గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు ప్రశంసా పత్రం అందజేశారు. నెల్లూరు లోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో జరిగిన క్రైమ్ మీటింగ్‌లో చట్ట వ్యతిరేక జూదములైన పేకాట,క్రికెట్ బెట్టింగ్‌లు అరికట్టడంలో,కేసుల దర్యాప్తులును త్వరితగతిన పూర్తి చేయడంలో తగ్గిన ప్రతిభ కనభరిచి నందుకుగాను అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాని అందజేశారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ

యువతి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -తోటపల్లి గూడూరు : అనుమానస్పద స్థితిలో ఓ యువతి మతి చెందిన ఘటన సోమవారం వెలుగు చూసింది. చెట్టుకు మత దేహం వ్రేలాడుతు న్నప్పటికి హత్య అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల మేరకు సుమారు 25 ఏళ్ల వయస్సులో వున్న గుర్తు తెలియని యువతి మతదేహం మండలంలోని సౌత్ ఆములూరు పొలాల గుండా పొట్లపూడి వెళ్లే పారుదల కాలువ సమీపంలో గల ఓ మామిడి చెట్టుకు వ్రేలాడుతోంది. మత దేహం బాగా కుళ్లి దుర్వాసన వస్తోంది. దీంతో మూడు రోజుల క్రిందట నుంచి ఈ మత దేహం చెట్టుకు వేలాడుతుంటుందని వుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. యువతి లెగ్గింగ్, పచ్చ చున్నీ ధరించి ఉంది.జడ బాగా పొడవుగా వుంది. సమాచారం అందుకున్న కష్ణపట్నం సి కె. వేమారెడ్డి, ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి, విఆర్ఒ పెంచలరావులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

జక్కా వెంకయ్యకు ఘన నివాళి

పలుచోట్ల రక్తదానం.. అన్నదానం..

ప్రజాశక్తి-నెల్లూరు

సారా వ్యతిరేక ఉద్యమం, భూ పోరాటాలు, రైతాంగ ఉద్యమాలు నడిపిన ఉద్యమాల రథసారథి జక్కా వెంకయ్య అని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక 16వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ముత్తుకూరు గేట్ సెంటర్లో జక్కా వెంకయ్య 5వ వర్ధంతిని పురస్కరించుకొని " పుచ్చదబ్బల పంపిణీ " కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జక్కా వెంకయ్య కుమార్తె , అల్లుడు శాంతి,సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. సిపిఎం శాఖా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, కుమార్, నారాయణ, లక్ష్మీ, మస్తానమ్మ,పద్మ పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా కార్యాలయంలో : సిఐటియు జిల్లా కార్యాలయంలో జక్కా వెంకన్న ఐదో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో జక్కా వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ మాట్లా డారు. ఎస్ కె రెహానా బేగం, కె. శేషగిరిరావు, కె. పెంచల నరసయ్య, కె. సురేష్, డి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

47, 48వ డివిజన్ శాఖల ఆధ్వర్యంలో.. ఆస్తులన్నీ ప్రజాసేవకు అంకితం చేసి, మరణించే వరకు ప్రజాసేవలో తరించిన జక్కా వెంకయ్య త్యాగధనుడు అని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి చంద్రారెడ్డి అన్నారు. జక్కా వెంకయ్య 5వ వర్ధంతి సందర్భంగా సిపిఎం 47, 48వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ మహాలక్ష్మమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎ శ్రీనివాసులు, 47, 48వ డివిజన్ శాఖ సభ్యులు బి కొండయ్య, టి చిన్నయ్య, పి శ్రీధర్, పి చిన్న రాయుడు, టి ఈశ్వరయ్య, సి.హెచ్ సురేష్, ఏ ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు పి సుబ్బరాయుడు, కె వెంకయ్య, డి ప్రసాద్, జి మల్లి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామారావు, గుర్రం సుబ్రహ్మణ్యం, కె. తిరుమల ఉన్నారు.

నగర పరిధిలోని 4 , 9 డివిజన్ల శాఖ ఆధ్వర్యంలో : మైపాడు గేటు సెంటర్లో జక్కా వెంకయ్య 5వ వర్ధంతి సందర్భంగా స్థానిక శాఖ సభ్యులు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి నివాళు లర్పించారు. పండ్ల మార్కెట్ హమాలీ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో చిన్న బజారులో జక్కా వెంకయ్య 5వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. 11వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య 5వ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. 26 డివిజన్ డ్రైవర్స్ కాలనీలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ సభ్యులు చాన్ బాషా, వెంకటేశ్వర్లు, కష్ణ,నాని, శేషయ్య,పార్టీ సభ్యులు అందరూ పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య నగర్ సిడి బ్లాక్ నందు జక్కా వెంకయ్య 5వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు , సిడి బ్లాక్ శాఖా కార్యదర్శి కరేటి నర్సయ్య పాల్గొన్నారు. 31వ డివిజన్ రామ కోటయ్య నగర్ సెంటర్లో జక్కా వెంకయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోనిస్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

6వ డివిజన్‌లో.. : జక్కా వెంకయ్య 5వ వర్ధంతి సందర్భంగా 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆ ప్రాంతంలో మజ్జిగ చలి వేంద్రం ఏర్పాటు చేశారు. సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు,ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, సిపిఎం నాయకులు కె.చెంగయ్య, ఎ.నాగయ్య, ఎ. రమణా రెడ్డి,పి.నాగరాజు, ఓ.తిరుపాల్ ఉన్నారు.

రూరల్ మండలి పరిధిలో .. రూరల్ మండలంలోని పలు గ్రామాలలో జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత జక్కా వెంకయ్య 5వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పొట్టే పాలెం గ్రామంలో జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడారు. సిపిఎం రూరల్ మండల కమిటీ సభ్యులు రమణయ్య, ముత్యాల నాగయ్య, దువ్వూరు వెంకటసుబ్బయ్య, ముత్యాల ఆదయ్య విరువూరు వెంకటరమణయ్య, కె.చింటూ, బి వరుణ్ తదితరులు పాల్గొన్నారు. దేవరపాలెంలో ఎగోలు భాస్కరు, సాంబయ్య ,చిన్న, శివకుమార్ పాల్గొన్నారు. ములుమూడిలోనూ కార్యక్రమం జరిగింది.

తోటపల్లిగూడూరు :మండలంలోని నరుకూరు సెంటర్‌లో జెక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో సోమవారం జక్కా వెంకయ్య 5వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. పేదలకు అన్నదానం చేశారు. తొలుత సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాల్తీరెడ్డి రమణమ్మ మాట్లాడారు. నరుకుర్ సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురా మయ్య, ఆటో కమిటీ సభ్యులు శివ, గణేష్, దయాకర్, కె మల్లి, లక్ష్మయ్య, గంధం వెంకటేశ్వర్లు, నెల్లూరు మస్తానయ్య, వేంపులూరు మహేష్, గోడ మల్లి, శీనమ్మ, మధు సూదనమ్మ, పెంటయ్య, శంకరయ్య, వెంకట శేషయ్య పాల్గొన్నారు.

మల్లికార్జునపురంలో.....

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్తీరెడ్డి రమణమ్మ, మండల కమిటీ కార్యదర్శి పచ్చా మధు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సిపిఎం మండల కమిటీ సభ్యులు కాల్తీరెడ్డి రమణమ్మ జక్కా వెంకయ్య సేవలను కొనియాడారు. బల్లి ఏడుకొండలు, రాగి లక్ష్మయ్య, గోడా మల్లికార్జున్ ఉన్నారు.

4, 9వ డివిజన్లలో..

32వ డివిజన్‌లో..

47, 48వ డివిజన్లలో..

సిఐటియు జిల్లా కార్యాలయంలో..

ఎన్‌టిఆర్ నగర్‌లో..

సుందరయ్య నగర్‌లో..

పండ్ల మార్కెట్ సెంటర్‌లో..

తోటపల్లి గూడూరులో..

కందమూరులో..

ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లో..

రెజ్లర్లపై పోలీసుల తీరు సరికాదు

నెల్లూరు : భారత రెజ్లర్లను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న తీరు జుగుప్సాకరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి పేరొకన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దేశ రాజధాని ఢిల్లీలో మహిళకు భద్రత కల్పించకపోగా భారత మహిళా రెజ్లరర్లపై పోలీసులు దాష్టీకాన్ని ప్రదరిశంచడం సిగ్గుచేటన్నారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

మంత్రి 'కాకాణి'కి సన్మానం

నెల్లూరు :యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కాకాని గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సోమవారం నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నరమాల సతీష్ కుమార్ మాట్లాడారు. రోగుల బాధ్యతతో విధులు నిర్వహించే డాక్టర్ గంగాధర్‌ను నగరంలోని ఎసి సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలకు బదిలీ చేయించి నందుకు , అప్కాస్ ఉద్యోగుల వేతనాల్లో ఏర్పడిన ప్రతిష్టంబనను తొలగించి వారి జీతాలు చెల్లించడంలో మార్గం సుగమం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గంగాధర్, అధ్యక్ష, కార్యదర్శులు కమ్మటి శ్రీనివాసులు, షేక్ సంధాని భాష, కార్యవర్గ సభ్యులు సయ్యద్ జబ్బార్, ఏ విజయ్ కుమార్, ట్రామా మళ్ళీ, రమేష్, షబ్బీర్, మోహన్ రాజు, జడ సామెల్, రమేష్ రాజు ,ఖాజా మొహిద్దిన్ ,అమీర్ జాన్,ఆరిఫ్ బాబు, కామాక్షయ్య, వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.

మంత్రిని సత్కరిస్తున్న దృశ్యం

మౌలిక వసతులు కల్పించాలి

ఉలవపాడు :ఉపాధి కూలీలకు పనిప్రదేశంలో కల్పించాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం సరికాదని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. మండలంలోని మన్నేటికోట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న పనిప్రదేశంలో వ్యవసాయ కార్మికులతో సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్‌డి గౌస్ భాషా పర్యటించారు. కూలీల సమస్యలు తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ఉపాది హామీకి రూ. 90కోట్లకు పైగా నిధులు కోత విధించారన్నారు. వేసవిలో ప్రభుత్వం టెంట్లు, మంచినీరు మెడికల్ కిట్లు లాంటివి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దన్నారు. 200 రోజుల పని, రూ. 600 కూలి ఇవ్వాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ జి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆర్ మోషే, మేట్లు టి ప్రసన్న ,ఆర్ స్వాతి, జి శ్రీలత ,మేరీ పాల్గొన్నారు.

1న గంధమహోత్సవం

గుడ్లూరు :సయ్యద్ సుల్తాన్ బిబి అమ్మవారి గంధ మహోత్సవాన్ని జూన్ 1న గురువారం రాత్రి వైభవంగా గంధమహోత్సవం నిర్వహించనున్నట్లు దర్గా ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా గంధం మహోత్సవ గోడ పత్రికను నిర్వాహకులు ఆవిష్కరించారు. గంధ మహోత్సవ కార్యక్రమాల వివరాలను దర్గా కమిటీ నిర్వాహకులు వెల్లడించారు.

వేసవిలో అప్రమత్తత అవసరం

తోటపల్లిగూడూరు : వేసవిలో సంభవించే ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ హమీద్ హెచ్చరించారు. ఎండల తీవ్రతపై కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ముందస్తు చర్యలపై సమావేశం నిర్వహిం చారు. వేసవిలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. డిటి శివయ్య, ఆర్ఐ సునీల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య, విఆర్ఒలు పాల్గొన్నారు.

95 శాతం ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండల పరిధిలోని రూ.300 కోట్లతో చేపట్టిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు 95 శాతం మేర పూర్తయ్యాయని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు.సోమవారం సాయంత్రం బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో జరుగుతోన్న అభివృద్ధి పనులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కలెక్టర్ ఎం హరి నారాయణ, అధికారులతో కలిసి మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రికార్డు సమయంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులను చేపట్టామన్నారు. ఇప్పటికే 95 శాతం మేర పనులు పూర్తికాగా, మౌలిక వసతులకు సంబంధించి మరో 5 శాతం పనులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ పనులను త్వరలో పూర్తిచేసి ముఖ్యమంత్రి చే ప్రారంభోత్సవం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ హార్బర్ ఏర్పాటుతో సుమారు ఆరువేల మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.అన్ని విధాల ఈ ప్రాంత రూపు రేఖలు పూర్తిగా మారి పోతాయన్నారు.కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బకింగ్ హామ్ కెనాల్ మరమ్మతులు, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి తమ దష్టికి తీసుకొచ్చారని, వీటిని పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించామన్నారు.ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, కావలి ఆర్డిఓ శీనా నాయక్, ఏపీ మారిటైం బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజగోపాల్ మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి: పట్టణంలోని బిట్ -2 ,3 సచివాలయం మండలంలోని జీ చెరువుపల్లి సచివాలయాన్ని జి చెరుపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు పనులను ఎంపీడీఓ పి ఐజాక్ ప్రవీణ్ ప్రవీణ్ సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయం 10:30 లోపల బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలని 100 శాతం సిబ్బంది హాజరు ఉండేలా డిడిఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బందికి సెలవ కావాలంటే సెలవును అప్రూవల్ చేయించుకొని సెలవులు తీసుకోవాలన్నారు. సర్వేలు వాలంటీర్లు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న సర్వేలను విధిగా పూర్తి చేసి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. జిచెరుపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హాజరు కరిముల్లా ప్రసన్న శ్రీను ఆంజనేయులు మండల కోఆర్డినేటర్ షేక్ గాజుల ఇమ్రాన్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిపై హేళన సరికాదు

ప్రజాశక్తి-ఉదయగిరి: అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు అందిస్తుంటే వాటికి మరో పేరు పెట్టి హేళన చేయడం ప్రతిపక్ష నాయకులకు సరికాదని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరులతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ లోని 14వ మైలు నుంచి ఉదయగిరి వరకు మండుటెండలను సైతం లెక్కచేయకుండా బైక్ ర్యాలీలో అత్యధిక జనవాహిని పాల్గొనడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ప్రజల్లో ఉన్న ఆధార అభిమానాలేనని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి తాగునీరు సమస్య లను తీర్చారని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరింతగా ప్రజలకు చేరవేస్తూ ఆయన సహాయ సహకారాలు మరింతగా అందిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటారని ఆకాంక్షించారు. 20 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా స్వతాగా ఇంత పెద్ద ఎత్తున పేద ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారంటే కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు సూపర్ పరిపాలనకు నిదర్శనం మన్నారు. ముందుగా మెట్టుకూరి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి శివాలయం దర్గాలు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. కార్యక్రమం లో సుభాని, రఫీ, మట్ట రామయ్య లక్ష్మయ్య ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయంలో ఆర్‌డిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అరుంధతీయవాడ సచివాలయాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎస్. కరుణకుమారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రజలకు అందచేస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది స్పందన కార్యక్రమంలో భాగంగా వస్తున్న అర్జీలపై తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పై అధికారులకు తప్పక తెలియచేసి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే అందేలా చూడాలన్నారు. వాలంటీర్ల హాజరు శాతం చాలా తక్కువగా ఉందని, ప్రతి ఒక్కరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. సచివాలయాల్లో ప్రజలకు సేవలందించేందుకు వచ్చే నగదును ఎప్పటికప్పుడు జమ చేస్తున్నామని తెలియచేయడంతో వారిని అభినందించారు. రికార్డుల నిర్వహణ తీరుపై ఆర్‌డిఒ సంతప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

టెండర్లు పిలిచి వర్క్‌ఆర్డర్ ఇవ్వాలి

ప్రజాశక్తి - కావలి

కావలి ఏపిఎస్‌పిడిసిఎల్ డివిజన్‌పరిధిలో ఎలక్ట్రికల్ కాంట్రాక్టు పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌లకు వర్క్‌ఆర్డర్లు ఇవ్వాలని కావలి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రామిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం స్థానిక డి.ఇఇ.కార్యాలయం ఎదుట ఆయన రిలేనిరాహారదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి రూరల్ ఫరిధిలోని వర్క్‌లను ఏ.ఈ.ఈ.చెప్పిన కాంట్రాక్టర్‌లకే డి.ఇఇ. పనులు అప్పచెబుతున్నారని, ఇందువల్ల అధికారులు సంపాదించుకుంటున్నారని తెలిపారు. కాని కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రూరల్ ఏ.ఈ.కి అనుకూలంగా ఉన్న కేవలం ఒక్క కాంట్రాక్టర్‌కే పనులు అప్పజెబితే, సంస్థను నమ్ముకుని వర్క్‌లు చేస్తున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు అన్యాయమైపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.ఇకనైనా డి.ఇఇ టెండర్లు పిలిచి వర్క్‌లు ఇవ్వాలని కోరారు. లేకపోతే అన్యాయమైపోతున్న కాంట్రాక్టర్లనందరినీ కూడగట్టి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో దాదాపు 40మంది ప్రజలు పాల్గొన్నారు. దీక్షలో ఉన్న రామిరెడ్డి కృష్ణారెడ్డికి షుగర్‌లెవల్స్ తగ్గిపోయి, అపస్మారక స్థితిలోకి పోయారు. హుటాహుటిన ఆయనను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు.

తాగునీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు పరిధిలో స్థానిక కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్ బాషలు సోమవారం తాగునీటి బోరు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం మాట్లాడుతూ గతంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తమ వార్డు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో వార్డులో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సచివాలయం పరిధిలో అత్యవసర అభివద్ధి పనుల్లో భాగంగా బోరు మంజూరు చేయించారు. దీంతో సోమవారం కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్ బాషాలు బోరు ఏర్పాటును లాంఛనంగా ప్రారంభించారు. వార్డులో ప్రజల ఇబ్బందిని తెలియచేయగానే స్పందించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.

జక్కా వెంకయ్య ఆశయాలను కొనసాగిస్తాం

దామరమడుగులో రక్తదానం చేస్తున్న దృశ్యం



ఇందుకూరుపేటలో

కొడవలూరులో

కోవూరులో

మర్రిపాడులో

ఉదయగిరిలో

కోవూరు గూడ్ షెడ్ యూనియన్

ఆత్మకూరులో

బిట్రగుంటలో

దగదర్తిలో

విడవలూరులో

బుచ్చిరెడ్డిపాళెంలో

అల్లూరులో

ఉదయగిరి

సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య ఐదో వర్ధంతిని సిపిఎం మండల కమిటీ రైతు సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఫర్దీన్ కాకు వెంకటయ్య మాట్లాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, సిఐటియు మండల అధ్యక్షులు తిరుపతయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు

జక్కా వెంకయ్య యువతకు ఆదర్శమని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య అన్నారు.సోమవారం స్థానిక పుచ్చల పల్లి సుందరయ్య భవన్ లో జక్కా వెంకయ్య 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ డి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, 5వ మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, సీనియర్ నాయకులు మునగాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు

స్థానిక బసవారెడ్డి శంకరయ్య భవనం స్థానిక సిపిఎంకార్యాలయంలో సోమవారం జక్కా వెంకయ్య 5వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి పాటి భాస్కర్, సిపిఎం నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, వాసా రఘురామిరెడ్డి, నేత గాని రమణయ్య, వెంకయ్య తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇందుకూరుపేట

జక్కా వెంకయ్య ఐదో వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద, మైపాడు గ్రామంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె షాన్ బాషా, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు చీమకుర్తి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జక్క వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి పేద ప్రజలకు అందజేశారు.కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ శ్యామ్ రెడ్డి ,కార్యదర్శి మనోహర్, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, కామ్రేడ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు

మండలంలోని నార్త్ రాజుపాలెం సెంటర్‌లో జక్కా వెంకయ్య 5వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపియం నాయకులు జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిపియం నాయకులు గోనె దయాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో దేవానందం, సిఐటియు నాయకులు నరసింహులు , ఆటో కార్మికులు పాల్గొన్నారు .

బుచ్చిరెడ్డిపాళెం

జక్కా వెంకయ్య ఐదవ వర్ధంతి వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. సిపిఎంకార్యాలయంలో ఆయన చిత్రపటానికి,పార్టీ సీనియర్ అభిమాని అత్తిపాటి కష్ణయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున మాట్లాడారు.అనంతరం పార్క్ సెంటర్లో ఆటో యూనియన్ కార్మికుల ఏర్పాటు చేసిన మజ్జిగ చదివేంద్రాన్ని ఆవాజ్ నాయకులు షేక్ జానీ బాషా ప్రారంభించారు. కార్యక్రమంలో పడవల సుబ్రహ్మణ్యం, మల్లికార్జున, షాహుల్, షేక్ మునీర్ అహ్మద్, షేక్ ఖాదర్ బాషా, పులి మల్లయ్య, పఠాన్ బాబు, పడవల సుబ్రహ్మణ్యం, ఆగర సుబ్బారావు, పముజుల శుభ కుమార్, కొమ్మి శ్రీనివాసులు, పాశం రాజయ్య, రాదయ్య, సుబ్బారావు, బాషా, పాల్గొన్నారు.

విడవలూరు

స్థానిక సిపిఎం కార్యాలయంలో జక్కా వెంకయ్య ఐదో వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ తుళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి నినాదాలు చేస్తూ మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుళ్లూరు గోపాల్ మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు మడపర్తి మస్తానయ్య, శాఖ కార్యదర్శి ఖాదర్ మస్తాన్, సిఐటియు మండల కార్యదర్శి దాసరి ఏడుకొండలు, మైపాటి పాపయ్య పాల్గొన్నారు

కోవూరు

స్థానిక మైథిలిసెంటర్‌లో జక్కా వెంకయ్య ఐదవ వర్ధంతి సభ, మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగింది సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కోవూరు మండల కన్వీనర్ గండ వరపు శేషయ్య, డప్పుకళాకారు నాయకులు తల్లు శ్రీనివాసులు, ఎస్‌కె బాబు, పెద్దబ్బయ్య, రమేష్, సుబ్బారావు, విజయకుమార్ సురేంద్ర, ఎస్.కె చాంద్ బాషా, సురేష్, రత్నమ్మ, హసీనా, మీరాంబి, చిన్నమ్మ, హరి, మణి, జానికిరాం, ఖాదర్‌బాషా, బాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

రైల్వే గూడ్ షెడ్‌యూనియన్

పడుగుపాడు రైల్వే లోడింగ్, అన్లోడింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరావు, గూడ్స్ షెడ్ కార్యదర్శి మూలం ప్రసాద్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు వేణు, వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్

జక్కా వెంకయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుత జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో జీవి శివప్రసాద్ , గంట లక్ష్మీపతి , డేవిడ్ రాజు , ఆత్మకూరు నాగయ్య , షేక్ సంధాని , ఎం. నాగేంద్ర , మహేష్, షేక్ గుల్జార్ బేగం, కొండ లక్ష్మమ్మ, ఎస్ పద్మ, వి.పద్మ, సుమతి, రమణయ్య, గద్దర్ బాబు, నంద శీను పాల్గొన్నారు.

దగదర్తి

మండలంలోని దగదర్తిలో నూతనంగా ఏర్పాటు చేసిన జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో అల్లూరు రోడ్డు నారాయణపురం, దామవరం, ఉప్పలపాడు, తదితర గ్రామాల్లో జక్కా వెంకయ్య ఐదవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమా లలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోపసాని రమేష్, ఒంటేరు సుధాకర్, గురజాల వెంకటేశ్వర్లు, పిరికిల మాల్యాద్రి, మందా మహేష్, కాకాని రామంజి పాల్గొన్నారు.

జగనన్న బైక్ ర్యాలీ విజయవంతం

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపిపై తెలుగుదేశం పార్టీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో జయహో జగనన్న బైకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ పరిశీలకును మెట్టకూరి ధనుంజయ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యున్ని కొన్ని పరిస్థితులు కారణంగా పార్టీ నుంచి బహిష్కరించడం విధితమేనని నియోజక వర్గంలో వైసిపిలో వచ్చే అపోహలు వీడేందుకు కలిగిరి నుంచి ఉదయగిరి వరకు 50 కిలోమీటర్ల మేరకు బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి పై ఉన్న అభిమానం ప్రేమతో వందలాది బైకులపై వైసిపి కార్యకర్తలు పాల్గొనడంతో ఈ నియోజకవర్గంలో మరో మారు పార్టీ విజయం తథ్యమని నిరూపనైందని ధీమా వ్యక్తం చేశారు. ముందుగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉదయగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో అల్లు రాజు, ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య, ఎస్సీ సెల్ నాయకులు గడ్డం హజరతయ్య, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సీతారామపురం

వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడిచిన సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం రాష్ట్రమంతటా నియోజకవర్గ కేంద్రాలలో తలపెట్టిన బైక్ ర్యాలీకి మండలం నుంచి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బిట్-1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజుల నేతత్వంలో వందల సంఖ్యలో బైకులు ర్యాలీగా ఉదయగిరి కి వెళ్లాయి. సీతారామపురంలో బైక్ ర్యాలీను పిసి అల్లూరు రాజు, రామిశెట్టి తిరుపతయ్యలు వైసిపి జెండా ఊపి ప్రారంభించారు.

కలిగిరి

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు అందిస్తుంటే వాటికి మరో పేరు పెట్టి హేళన చేయడం ప్రతిపక్ష నాయకులకు సరికాదని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకురి చిరంజీవి రెడ్డి విమర్శించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ లోని 14వ మైలు నుంచి ఉదయగిరి వరకు మండుటెండలను సైతం లెక్కచేయకుండా బైక్ ర్యాలీ ర్యాలీలో అత్యధిక జనవాహిని పాల్గొనడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ప్రజల్లో ఉన్న ఆధార అభిమానాలేనని అన్నారు. నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి త్రాగునీరు సమస్య లను తీర్చారని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరింతగా ప్రజలకు చేరవేస్తూ ఆయన సహాయ సహకారాలు మరింతగా అందిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటారని ఆకాంక్షించారు. 20 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా స్వతాగా ఇంత పెద్ద ఎత్తున పేద ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం, ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి బండారు మల్లికార్జున సతీష్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024లో అధికారంలోకి రావడానికి వైసిపి నేతలు కార్యకర్తలు అండదండలుగా ఉంటామని వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనల మేరకు ఇటీవల అమరావతిలో ఇళ్ల పట్టాల పంపిణీ విషయమై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జగనన్న పరిపాలన నాలుగేళ్లు విజయవంతంగా పూర్తి అయినందుకు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిం చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, నోటి వినయ్ కుమార్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన జనసేన నేతలు

ప్రజాశక్తి-అల్లూరు

స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం జనసేన మండల పార్టీ అధ్యక్షులు కారుమంచి కార్తీక్ శర్మ, పలువురు నేతలు కమిషనర్ ఫణికుమార్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ని కించపరిచే విధంగా అల్లూరులో ఫ్లెక్సీలు వేయడం చాలా దారుణమని పేర్కొన్నారు. వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని కోరారు.

ఫ్లెక్సీలను తొలగించాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో వైసిపి వారు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని కించపరిచే విధంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాలంటూ, ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ వారు వేసిన ఫ్లెక్సీల్లో పవన్ కళ్యాణ్ ని కించపరిచే విధంగా చూపడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు జై భీమ్ సేవాదళ్ ఆధ్వర్యంలో కళ్ల పరీక్షలు చేయించుకున్న 30 మంది కి కళ్లజోడు అందజేశారు .ఈ సందర్భంగా బత్తల రవి మాట్లాడుతూ .ఏప్రిల్ 30వ తేదీ అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఆ క్యాంపులో వైద్యులు పరీక్షలు చేసి 14 మందికి కంటి ఆపరేషన్లు, మరో 30 మందికి కళ్లజోళ్లు అవసరం అని అన్నారని అన్నారు .కార్యక్రమంలో బోగోలు బజార్ సెంటర్లోని జోనీ ఐ కేర్ సెంటర్ ప్రొప్రైటర్ దాసరి సందీప్, టెక్నీషియన్ సాల్మన్ రాజ్, కంటి పరీక్షలు చేయించుకున్న వారు తదితరులు ఉన్నారు.

పర్యావరణ పై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: కొండాయపాలెం సచివాలయంలో సోమవారం అటవీ శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది మాట్లాడుతూ అటవీ శాఖ రేంజ్ అధికారి టీ. ఉమామహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా సచివాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించామన్నారు. జూన్ 5 తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

గర్భిణులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ప్రతి సోమవారం గర్భిణులు వైద్య పరీక్షల నిమిత్తం వస్తూ ఉంటారు. ఇదే క్రమంలో సోమవారం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు గర్భిణులు అధికంగా రావడంతో గమనించిన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం తన సొంత నిధులతో వారికి మజ్జిగ ప్యాకెట్లను వేరుశనగ ముద్దలను అందించారు. చల్లని నీటిని ఏర్పాటు చేశారు. వారు ఉన్న విభాగంలో త్వరగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అదనపు సిబ్బందిని కేటాయిం చారు.. ప్రభుత్వ వైద్యశాలలో ఇంతటి ఆదరణ చూపడం నిజంగా చాలా సంతోషంగా ఉందని గర్భిణులు వైద్యశాలకు వచ్చిన ప్రజలు కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ మునికష్ణ, డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఓ తనిఖీ

ప్రజాశక్తి-అల్లూరు:

మండలంలోని బీరంగుంట సచివాలయాన్ని సోమవారం ఎంపీడీఓ శ్రీదేవి తనిఖీ చేశారు. సచివాలయాల్లో పలు రికార్డు లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందజేశారు.

పొగాకు బేళ్లు కొనుగోళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి గుండెమడకల క్లస్టర్‌కు చెందిన రైతులు 637పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకు వచ్చారు.వీటిలో 613బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.వివిధ కారణాలతో 01పొగాకు బేలు ను తిరస్కరించారు.

అధిక బరువుతో ఉన్న 23పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. వీటిలోఎన్ ఎస్ 01 ఉన్నాయి. కిలో పొగాకు గరిష్ట ధర 200 రూపాయలు కాగా కనిష్ట ధర 186 రూపాయలు.సగటు ధర199.78 నమోదు. వేలం లో 13మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ఎఎస్‌పేట:తహశీల్దార్

అన్నదాత.వెంకటరమణ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పి సుభద్ర ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో అనంత సాగరం తహశీల్దార్ విధులు నిర్వహిస్తున్న ఏవి రమణ రావు, ఏఎస్ పేట కు బదిలీపై వచ్చారు.

పరిశుభ్రతలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణ మహిళ సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ఉన్న అపోహలను పోగొట్టి కౌమార బాలికలను భాగస్వాములు చేసి వారితో ర్యాలీ నిర్వహించి సాంస్కతిక కార్యక్రమాలు చేసి వారిలో అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్పర్సన్ కుమారి వెంకట రమణమ్మ, మహిళా ఆరోగ్యం పై మహిళ కు అవగాహన ఎంతో మంచిదని తెలియ జేశారు. కార్యక్రమంలో కమిషనర్ బి.నాగేశ్వరరావు, మహిళా ఆరోగ్యం,పిల్లల పోషణ అనే అంశం పై చర్చించారు మెప్మా సిఎంఎం ఇన్‌చార్జి వి.అంకయ్య మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం అంశం ప్రతి సమాఖ్య మీటింగ్ లో అజెండాగా పెట్టాలని ఏఎన్ఎం ల ద్వారా అవగాహనా కల్పించాలని తెలియ జేశారు. కార్యక్రమంలో సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు , ఆర్పీలు, డ్వాక్రా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభ

ప్రజాశక్తి-ముత్తుకూరు

ముత్తుకూరు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటో ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహిం చారు. నేడు ఉదయం 9 గంటలకు నేలటూరులోని ఏపీ జెన్కో గేటు దగ్గర సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బహిరంగ సభ జరుగుతోంది. ఈ బహిరంగ సభకి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్ రావు పాల్గొంటున్నారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు ముత్తుకూరు మండలం గోడా భాస్కర్, ఏపీ జెన్కో నాయకులు కె.నాగరాజు, ఆమారి అనిల్, నక్క శ్యాం ప్రసాద్, డి.శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, తాడేపల్లి గూడెం

STC 44/2022

Between :
చెరుకూరి మేరి రత్నకుమారి ..... ఫిర్యాది
మరియు
లక్కంరాజు @ లంకరాజు సుబ్బరాజు అండ్ బ్రదర్స్ .... ముద్దాయిలు

ముద్దాయిలు : 1. లక్కంరాజు @ లంకరాజు సుబ్బరాజు, తండ్రి : నరసరాజు, మేల్, వయస్సు 53 సంIIలు నివాసం ఫ్లాట్ నెం.103, డో.నెం.43-106/1-58ఎ, ఇంద్ర నాయక్ నగర్, వానపల్లి వారి వీధి, అజిత్ నగర్, ఏఎస్ఆర్ నగర్, విజయవాడ - 15
2. ముద్దపోలు నాగమణి, తండ్రి : సుబ్రమణ్యం, స్త్రీ, వయస్సు 49 సంIIలు, నివాసం : ఫ్లాట్ నెం.303, మాగుంట లేఅవుట్, అన్నమయ్య బొమ్మ సర్కిల్ వద్ద, దర్గామిట్ట, నెల్లూరు, నెల్లూరు జిల్లా - 524003.

ఫిర్యాది తరపున జారీ చేసిన పేపరు ప్రకటన U/O 5 Rule 20 CPC ప్రకారం

పై నెంబరు కేసులో ముద్దాయిలకు పలుమార్లు ఫిర్యాది కోర్టు ద్వారా సమన్లు పంపినా సదరు సమన్లు తీసుకొనుటకు **ముద్దాయిలు 1 మరియు 2** ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున సమన్లు అమలు జరగనందున ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియపర్చమని పై కోర్టువారు ఉత్తర్వులు జారీచేసినారు. కావున పై కోర్టువారి ఎదుట **ది.12.06.2023న ఉదయం గంII10.30నిIIలకు** స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ, హాజరు అయ్యి పై తెల్పిన కేసు నందు సమాధానం తెల్పవలెను. లేనియెడల మీపై పరోక్షంగా తీర్మానం చేసి తీర్పు చెప్పగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

స్థలం : తాడేపల్లి గూడెం తేది : 29.05.2023

ఇట్లు : శిరిగినీడి విజయకృష్ణ,
అడ్వకేటు, అడిషనల్ పీపీ
అజంత కాంప్లెక్స్ వెనుక, రామారావుపేట, తాడేపల్లిగూడెం - 534101, పIIగోII జిల్లా. సెల్ : 9440111251

In the Court of the 1 st Addl. District Judge : Nellore
O.S.No. 95 / 2022

Kanchi Venkata Ramanaiah - Plaintiff
Vs
1. Eduru Jyothi
and 2 others - Defendants

Notice to 2 nd Defendant

Eduru Venkata Rukesh Reddy, Son of Late **Eduru Harindranatha Reddy,** Residing at New Door No.16-15-1070, Swetha Sowdham Pinakini Avenue, Opp. Apollo Hospital, Muthukur Road, Nellore City - 524003.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తిని ప్రతివాదులును రిజిష్టరు చేయమని మరియు పరిహారములు రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై Specific performance దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం **తే19-06-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్సి., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.